# Andhra Jyothi

## కానిస్టేబుల్ పోస్టులకు

# భారీగా దరఖాస్తులు

- **4548 పోస్టులకు 4.12లక్షల అప్లికేషన్లు.. నేటితో ఆఖరు**

అమరావతి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు భారీగా దరఖాస్తులొచ్చాయి. నాలుగేళ్ల తర్వాత నోటిఫికేషన్ వెలువడటం, వయో పరిమితి రెండేళ్లు పెంచడంతో అనూహ్యంగా అప్లికేషన్లు వచ్చాయి. మొత్తం పోస్టులు 4,548 కాగా మంగళవారం నాటికి 4.12లక్షల మంది దరఖాస్తులు పంపారు. రాష్ట్రస్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు జూలై 22న విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం 3216మంది సివిల్ కానిస్టేబుల్, 1067ఏఆర్, 240జైలు వార్డర్లు, 25మహిళా వార్డర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించింది. బుధవారం చివరి రోజు కావడంతో ఇంకో పదివేల అప్లికేషన్లు రావచ్చని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అంచనా వేస్తోంది. మంగళవారం సాయంత్రానికి వచ్చిన దరఖాస్తుల్లో 3.57లక్షల మంది పురుషులు, 55వేలమంది మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్రంలో విస్తీర్ణం పరంగా అతిపెద్దదైన అనంతపురం జిల్లా నుంచి అత్యధికంగా 41వేల దరఖాస్తులు రాగా చిన్నదైన శ్రీకాకుళం జిల్లా నుంచి 40వేల దరఖాస్తులు వచ్చాయి.